క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌కు వినతి



మధుసూదన్‌కు వినతి పత్రం అందిస్తున్న శ్రీనివాస్

నేలకొండపల్లి: స్థానిక మేజర్ పంచాయతీ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.10 కోట్ల పనులను బహిర్గతం చేయాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ కోరుతూ.. గురువారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతి పత్రం సమర్పించారు. పనుల కేటాయింపులో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంచర్లలో వీధిలైట్లు, రహదార్లను వెంచర్ల నిర్వాహకులతో మాత్రమే వేయించాలని కోరారు. ప్రభుత్వ నిధులు వినియోగిస్తే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రి స్థలాన్ని వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు కాకుండా ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి

కామేపల్లి: సీజనల్ వ్యాధులబారిన పడకుండా ముందస్తుగా గ్రామాల్లో శుక్రవారం నుంచి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చందన అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చెప్పారు.

'సర్వజ్ఞ'లో బనానా డే

ఖమ్మం సహకారనగర్: నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో గురువారం బనానా డే నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్.వీ. నాగేంద్రకుమార్, సీలిమ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రీ ప్రైమరీ విద్యార్థులకు అరటి పండ్లు తినటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థులకు అభినందనలు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల జాతీయ స్థాయిలలో నిర్వహించిన ఇండియన్ ఒలంపియాడ్ క్వాలిఫైడ్ ఇన్ మ్యాథ్‌మేటిక్స్ అర్హత పరీక్షలో మమత రోడ్డులోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఈమేరకు పాఠశాల యాజమాన్యంతో పాటు డీఈఓ సోమశేఖర్ శర్మ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజశేఖర్‌రెడ్డి, డీజీఎం చేతన్ మాధూర్, ఆర్ఐ జయప్రకాశ్, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మండలంలోని పైనంపల్లిలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోనాయిగూడెంలో సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ మహిళలకు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ నర్సయ్య, కార్యదర్శి వీరబాబు, అంగన్‌వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ నిరసనలో జిల్లా ఐద్వా నేతలు

ఖమ్మంమయూరిసెంటర్: బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, ఆ పార్టీని గద్దె దించకపోతే మహిళలకు భవిష్యత్ ఉండదని ఐద్వా ఆధ్వర్యాన ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద గురువారం తలపెట్టిన నిరసన ర్యాలీలో ఖమ్మం జిల్లా సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, ఐద్వా జిల్లా నాయకురాలు బండి పద్మ, మాచర్ల భారతి, మెరుగు రమణ, షేక్ మేహరున్నీసా బేగం, పయ్యావుల ప్రభావతి, పత్తిపాక నాగసులోచన తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ శుక్రవారం మండలంలో పర్యటించనున్నట్లు తహసీల్దార్ లక్ష్మి తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు స్థానిక రైతు వేదికలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, బతుకమ్మ చీరలు, క్రీడా కిట్లను అందజేస్తారని చెప్పారు. అనంతరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	చిన్నా 800
సాయిరాం	మామా మశ్చీంద్ర
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	చంద్రముఖి 2
సుందర్	రూల్స్ రంజన్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మంను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దా..

- అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నా...
- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మైనార్టీలకు ఆర్థిక సాయం చెక్కులు అందజేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలోని ప్రతీ డివిజన్‌ను అభివృద్ధి చేస్తూ స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. కేఎంసీ పరిధిలోని 26, 37, 39, 40, 42వ డివిజన్లలో రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాభివృద్ధికి చిత్తశుద్ధి, నిజాయితీ, నిబద్ధతతో పని చేయడంతోనే ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. అనంతరం భక్తరామదాసు కళా క్షేత్రంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులందరికీ గృహలక్ష్మి వర్తిస్తుందని తెలిపారు.

సకల జనుల సంక్షేమమే ధ్యేయం

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మైనార్టీ బంధు ద్వారా 120 మందికి ఆయన చెక్కులు అందజేశారు. అలాగే, మైనార్టీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అమలుచేస్తున్న డ్రైవర్ కం ఓనర్ పథకం ద్వారా ఇద్దరికి కార్లు, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 400 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేసిన మంత్రి మాట్లాడారు. ఈకార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్, సుడా చైర్మన్లు దోరేపల్లి శ్వేత, విజయ్‌కుమార్, జెడ్పీటీసీ ప్రియాంక, కేఎంసీ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి.. రెండు కళ్లు

రఘునాథపాలెం: రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావిస్తోందని మంత్రి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో రూ.2.90 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి మాట్లాడారు. ఒకప్పుడు నడడానికే ఇబ్బంది ఎదురయ్యే మట్టి రోడ్లను సీసీగా తీర్చిదిద్దామని తెలిపారు. డీఆర్‌డీఓ విద్యాచందన, జెడ్పీటీసీ ప్రియాంక, ఎంపీపీ గౌరి, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ విల్సన్, సర్పంచ్‌లు మనోహర్ రెడ్డి, మంగీలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందాళ

తిరుమలాయపాలెం: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్న వారిని నమ్మి మోసపోవద్దని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరలు, స్పోర్ట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, రహదారి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ మంగీలాల్, డీటీ నర్సింహారావు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛపై కేంద్రం దాడి



నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నేతలు, ప్రజా సంఘాలు నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై దాడి చేస్తోందని, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసిందని అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఖమ్మం జెడ్పీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వివిధ పక్షాలు, జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యాన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం, ప్రజాపంథా జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ప్రత్యామ్నాయ పౌర సమూహం సభ్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, ఎంఎఫ్ గోపీనాథ్‌లు మాట్లాడుతూ.. న్యూస్ క్లిక్ మీడియా సంస్థపై దాడి చేయడమే కాకుండా అందులో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు, ఉద్యోగుల నివాసాలపై ఢిల్లీ పోలీసులు దాడులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తే సహించేది లేదని అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్), టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘాల నేతలు కె.రాంనారాయణ, చిర్రా రవి, కె.శ్రీనివాసరెడ్డిలు కేంద్ర ప్రభుత్వ తీరును నిరసించారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఏకకాలంలో అప్పులు రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఖమ్మంమయూరిసెంటర్: రుణమాఫీ పథకం కింద ఏకకాలంలో బ్యాంక్, ప్రైవేట్ అప్పులను వడ్డీతో సహా రద్దు చేయాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాఫీ పొందిన రైతులు ఖాతాలో డబ్బులు జమ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, యూరియా స్టాకు ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో యూరియా కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. వర్షాభావంతో దిగుబడి తగ్గిన అన్ని పంటలకు వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ నాయకులు పాశం అప్పారావు, మారుతి మల్లయ్య, కేళోత్ లక్ష్మణ్, ధరావత్ లక్ష్మణ్, నాగిరెడ్డి, దేవలా తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అవకతవకలపై రాస్తారోకో..



ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న దళితులు, నాయకులు

రఘునాథపాలెం: దళితబంధు పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ గురువారం దళితులు ఆందోళనకు దిగారు. తొలుత బూడిదంపాడు గ్రామస్తులు ఖమ్మం–ఇల్లెందు రహదారిపై రాస్తారోకో, అనంతరం రఘునాథపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దళితబంధు పథకాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, తమవారికి చెందిన పేర్లనే దళితబంధు జాబితాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కుటుంబానికి చెందిన పలువురితో పాటు వారి బంధులువులకు, ఉద్యోగం, ఆర్థికంగా ఉన్నవారికి, వలస వచ్చిన వారికి,ఉద్యోగ రీత్యా వేరే రాష్ట్రాలకు వెళ్లిన వారికి దళితబంధు కేటాయించారని ఆరోపించారు. గంటకు పైగా రాస్తారోకో చేయడంతో రఘునాథపాలెం ఎస్సై అక్కడకు చేరుకొని వారికి నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం దళితులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంతోటి ఆనందం, గుడిబండ్ల శ్రీకాంత్, కోపల రవి, గుడిబండ్ల విజయరాజు, వేల్పుల రమేష్, తాళ్లపల్లి అనిల్, పిల్లి పవన్, విజయ, మాణిక్యం, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

రోడ్డుపై ఆందోళన చేసి రాకపోకలకు ఇబ్బంది కలిగించినందుకు ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని బూడిదంపాడు వద్ద ఖమ్మం – ఇల్లెందు ప్రధాన రహదారిపై దళిత బంధు ఇప్పించాలని కోరుతూ రోడ్డుపై ఆందోళన చేసి రవాణాకు ఇబ్బంది కలిగించినందుకు ఆరుగురుపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

సీపీఎం ఆధ్వర్యాన నిరసన

ఖమ్మంరూరల్: మండలంలోని కాచిరాజుగూడెం గ్రామంలో అసంపూర్తిగా నిర్మించిన డ్రెయినేజీ వల్ల ఇళ్ల ముందు మురుగునీరు నిలుస్తుందని, తద్వారా దుర్గంధం వెదజల్లుతూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపిస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అద్దంకి తిరుమలయ్య మాట్లాడుతూ.. గ్రామంలో సైడ్ డ్రెయిన్లు, ఇతర సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకోవాలని సర్పంచ్ చెప్పడం సమంజసం కాదని, గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంకటరమణ, గురవయ్య, మురళీ, శ్రీరాములు, కాశేశ్వరరావు, చాంద్, నవాబ్, భాస్కర్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజుల ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పతానపు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పెర వెంకట నరసయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొప్పెర జానకిరాములు, నర్ల శ్రీనివాస్ కోరారు. గురువారం ఖమ్మం సంఘ కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన మంగయ్య, పిట్టల రాంబాబు, దాంతాల నర్సింహారావు, నర్ల శేషు, తురక నారాయణ, బైరు గురునాథం, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు



వంటావార్పులో పాల్గొన్న కార్మికులు, నాయకులు

కామేపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 10 రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే దశల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు శాంతయ్య, సర్పంచ్ అజ్మీర అర్జున్, బాదావత్ శ్రీను, మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, సుకణమ్మ, గోవిందమ్మ, బుచ్చమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

నేలకొండపల్లి: ఆల్ పింఛన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రావెళ్ల భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్‌దారుల సమస్యల పరిష్కారాని కోసం నవంబర్‌లో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. మూడు విడుదల డీఆర్‌ను వెంటనే అందించాలని పేర్కొన్నారు. ఈ నెల 12న హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సంఘం నాయకులు చిట్లా భాస్కర్‌రెడ్డి, మానుకొండ దుర్గారావు, నరసింహారావు, దాసారి స్వామినాథం, ఏలూరి కోదండ రామారావు, వల్లంచెట్ల భాస్కర్ రావు, తోట రామయ్య, షేక్ భాషా పాల్గొన్నారు.

యువతపై ప్రభుత్వానికి చిన్నచూపు



సదస్సులో మాట్లాడుతున్న మనోహర్‌రాజు

నేలకొండపల్లి: కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో యువతకు సరైన ఉపాధి, ఉద్యోగాలు కల్పించకుండా ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తోందని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, ప్రజాపంథా జిల్లా నాయకుడు సీ.వై.పుల్లయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, నాగేశ్వరరావు, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే పాలేరులో బస్టాండ్



బోదులబండ ప్రచారంలో ప్రసాద్‌రెడ్డి, తదితరులు

నేలకొండపల్లి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పాలేరుకు బస్టాండ్ సాధ్యమని ఆ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బోదులబండలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి ఇంటింటికి తిరుగుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు తుంబూరు దయాకర్‌రెడ్డి, మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, వెంకన్న, చిదుముల జానారెడ్డి, కట్టికోల నాగేశ్వరరావు, మీసా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'కావ్య'కు ఐఎస్ఓ సర్టిఫికెట్



వేడుకలు నిర్వహిస్తున్న కావ్యచంద్, సిబ్బంది

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం కావ్య ఆస్పత్రికి అంతర్జాతీయ ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించినట్లు గురువారం ఆస్పత్రి సీఈఓ డాక్టర్ యలముడి కావ్యచంద్ తెలిపారు. అత్యాధునిక, నాణ్యతకల వైద్యం, ఎండోక్రినాలజీ, జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, క్రిటికల్ కేర్ రంగాల్లో అందిస్తునందుకు గాను సర్టిఫికెట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సంబరాలు నిర్వహించగా.. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ రవీందర్, ప్రసూన పారుపల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అండగా ఏఐటీయూసీ



మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి

కామేపల్లి: ఏఐటీయూసీ పోరాట ఫలితమే అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందని సీఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీహెచ్.సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని, అంగన్‌వాడీలు ఏఐటీయూసీ సంఘానికి మద్దతుగా నిలిచి మిగతా సమస్యలను పరిష్కరించుకుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, జిల్లా సంఘ కార్యదర్శి విజయకుమారి, ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు ఆదిలక్ష్మి, మండల కార్యదర్శి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపై ప్రజల తిరుగుబాటు తప్పదు..



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలరావు

ఖమ్మంరాపర్తినగర్: ఫాసిస్టు పద్ధతుల్లో ప్రతిపక్షాలపై కేసులు పెట్టి వేధిస్తున్న బీజేపీపై ప్రజల తిరుగుబాటు తప్పదని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నల్లమోతు తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం నగరంలోని శ్రీనగర్ కాలనీలోని ఆప్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ వ్యవహారం చూస్తే దేశంలో ఎమర్జెన్సీని పెట్టే నియంతృత్వ సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆప్ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, మధిర ఇన్‌చార్జ్ గంధం పుల్లయ్య, పాలేరు ఇన్‌చార్జ్ పసుమర్తి శ్రీనివాస్, సత్తుపల్లి ఇన్‌చార్జ్ సిద్దెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు

ఖమ్మంవ్యవసాయం: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు ఉద్యోగోన్నతి లభించింది. ఉమ్మడి జిల్లాలో ఆరుగురు ఉద్యోగులు ఉద్యోగోన్నతులు పొంది గురువారం వారికి కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరారు. మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్(జేడీ) మల్లేషం ఆదేశాల మేరకు ఖమ్మం మార్కెటింగ్ శాఖ అధికారి ఎం ఏ అలీం పర్యవేక్షణలో గురువారం అర్హులైన ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పించారు. కాగా, ఉద్యోగోన్నతలు కల్పించిన మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడేపల్లి కిరణ్‌కుమార్, ఇ.నరేష్‌కుమార్‌లు కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్‌జీవోస్ ప్రతినిధులు పదోన్నతుల్లో సహకరించారని ప్రతినిధులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగోన్నతి పొందిన వారి వివరాలిలా..

ఉద్యోగి పేరు	మార్కెట్ ప్రదేశం	ప్రస్తుత స్థానం	ఉద్యోగోన్నతి స్థానం	బదిలీ ప్రదేశం
ఎండీ.వజీరుద్దీన్	కల్లూరు	సూపర్‌వైజర్	అసిస్టెంట్ సెక్రటరీ	ఖమ్మం
సీహెచ్. వెంకటలక్ష్మి	కొత్తగూడెం	సూపర్‌వైజర్	అసిస్టెంట్ సెక్రటరీ	భద్రాచలం
హియాయిత్ హుస్సేన్	ఖమ్మం	అసిస్టెంట్ సూపర్‌వైజర్	సూపర్‌వైజర్	కొత్తగూడెం
బి.జగదీశ్	మధిర	అసిస్టెంట్ సూపర్‌వైజర్	సూపర్‌వైజర్	కల్లూరు
సీహెచ్.బాలాజీ	ఖమ్మం	జూనియర్ సూపర్‌వైజర్	బిడ్ క్లర్క్	ఖమ్మం
శోభారాణి	దమ్మపేట	జూనియర్ సూపర్‌వైజర్	బిడ్ క్లర్క్	భద్రాచలం

కష్టపడి పోలీసు కొలువులు సాధించి..

టీఎస్‌పీఎస్సీ బుధవారం విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. కొందరు కోచింగ్ ద్వారా, మరికొందరు యూట్యూబ్ చానల్ ద్వారా నేర్చుకొని కష్టపడి పోలీసు కొలువులు సాధించారు. కూలీనాలీ చేసుకుంటూ చదివించిన వారి తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం చూపించి శభాష్ అనిపించుకున్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆరుగురు, నేలకొండపల్లి మండలంలో తొమ్మిది మంది, కామేపల్లి మండలం జాస్తిపల్లిలో ఒకరు, ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్ నుంచి 44 మంది, కూసుమంచి మండలంలో ఐదుగురు, ఖమ్మంరూరల్‌లో ఐదుగురు, ఖమ్మం అర్బన్‌లో ఒకరు, రఘునాథపాలెం మండలంలో ముగ్గురు కొలువులు సాధించగా.. వారిని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్ మండలం కామంచికల్ పంచాయతీలో ఎంపికైన దాసరి కవిత, పిండిగ ప్రవీణ్, కుసుమూరి నవ్య

కూసుమంచి మండలంలో.. అఖిల (కూసుమంచి) గోవర్ధన్‌రెడ్డి (రాజుపేటబజార్) సరేష్‌రెడ్డి (కిష్టాపురం)

కామేపల్లి: తూము శ్రీకాంత్ (జాస్తిపల్లి)

ఖమ్మం అర్బన్: ధరావత్ మణికంఠ



తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన గోకినపల్లి ఊహిక, ఉదయ్‌కుమార్, కట్టోజు మోహనాచారి, నేలమర్రి ఉదయ్‌కుమార్(పాతర్లపాడు), కొత్తపల్లి మహేష్(కాకరవాయి)

రఘునాథపాలెం మండలం వీవీ పాలెంకు చెందిన కంపసాటి వెంకటేశ్, వర్ధమైన సాయికుమార్, కారుమంచి గుణశేఖర్